# టీఎస్‌పీఎస్సీ - గ్రూప్ II

## పేపర్ - I

## జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్

## మోడల్ పేపర్

**సమయం: 150 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 16వ లోక్‌సభలో ఎంత మంది మహిళా ఎంపీలు ఉన్నారు?

ఎ) 42 బి) 52 సి) 62 డి) 72

**2.** కృష్ణా, గోదావరి బేసిన్లలోని నికర, మిగులు జలాలను వినియోగించుకుని ఎన్ని ఎకరాలను సాగులోకి తేవడమే లక్ష్యంగా తెలంగాణ జలవిధానం ముసాయిదాను సిద్ధం చేశారు?

ఎ) 25 లక్షల ఎకరాలు బి) 50 లక్షల ఎకరాలు సి) 75 లక్షలు ఎకరాలు డి) కోటి ఎకరాలు

**3.** ఐక్యరాజ్యసమితి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి బాన్‌కీమూన్ పదవీ కాలం ఏ రోజుతో ముగుస్తుంది?

ఎ) 2016 డిసెంబరు 31 బి) 2017 డిసెంబరు 31 సి) 2018 డిసెంబరు 31 సి) 2019 డిసెంబరు 31

**4.** స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 2016 మార్చిలోగా పట్టణ ప్రాంతాల్లో ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?

ఎ) 10 లక్షలు బి) 25 లక్షలు సి) 40 లక్షలు డి) 50 లక్షలు

**5.** దిల్లీలో ఇటీవల జరిగిన 'ఫోర్బ్స్ ఇండియా లీడర్‌షిప్ అవార్డ్స్ (ఫిలా)' ప్రదానోత్సవ కార్యక్రమంలో జీవితకాల సాఫల్య పురస్కారాన్ని గెలుపొందిన ఆర్.సి.భార్గవ ఏ కంపెనీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు?

ఎ) హరీ మోటోకార్ప్ బి) మారుతీ సుజుకీ సి) బజాజ్ ఆటో డి) టీవీఎస్ ఇండియా

**6.** తెలంగాణలో ఇంటింటికీ నీరందించేందుకు ఎంత మొత్తంతో జలహారం పథకాన్ని చేపట్టారు?

ఎ) రూ. 15 వేల కోట్లు బి) రూ. 25 వేల కోట్లు సి) రూ. 35 వేల కోట్లు డి) రూ. 45 వేల కోట్లు

**7.** ఎవరి జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తోంది?

ఎ) మహాత్మాగాంధీ బి) నెల్సన్‌మండేలా సి) మదర్‌థెరెసా డి) మార్టిన్ లూథర్ కింగ్

**8.** మరుగుజ్జు గ్రహం ప్లూటో చుట్టూ తిరుగుతున్న దాని ఏ చందమామను నాసా వ్యోమనౌక న్యూహోరైజాన్స్ ఇటీవల అద్భుతంగా చిత్రీకరించింది?

ఎ) చరాన్ బి) నిక్స్ సి) హైడ్రా డి) కెర్బరోస్

**9.** మహాత్మాగాంధీ–నెల్సన్‌మండేలా క్రికెట్ ఫ్రీడం సిరీస్ ఇటీవల ఏ రెండు దేశాల మధ్య జరిగింది?

ఎ) భారత్–ఆస్ట్రేలియా బి) భారత్–శ్రీలంక సి) భారత్–వెస్టిండీస్ డి) భారత్–దక్షిణాఫ్రికా

**10.** ఎత్తయిన ప్రదేశాలకు సంబంధించి పరిశోధనలు చేయడానికి 'ఎక్స్‌ట్రీమ్ ఆల్టిట్యూడ్ రిసెర్చ్ సెంటర్' పేరిట డీఆర్‌డీవో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన భూతల పరిశోధన కేంద్రాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలోని చంగ్లాలో ఏర్పాటు చేసింది?

ఎ) హిమాచల్‌ప్రదేశ్ బి) ఉత్తరాఖండ్ సి) హరియాణా డి) జమ్మూకశ్మీర్

**11.** 'స్వచ్ఛభారత్–స్వచ్ఛతెలంగాణ'లో భాగంగా తెలంగాణలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, చెత్త సేకరణలో ఏ పురపాలక సంఘం 100% లక్ష్యం సాధించి తొలి స్థానంలో నిలిచింది?

ఎ) మిర్యాలగూడ బి) మంచిర్యాల సి) సిద్ధిపేట డి) తాండూరు

**12.** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నరసన్న పేటలు ఏ జిల్లాలో ఉన్నాయి?

ఎ) మహబూబ్‌నగర్ బి) మెదక్ సి) వరంగల్ డి) కరీంనగర్

**13.** రుద్రమ దేవి సినిమాకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఎంతశాతం పన్ను రాయితీని కల్పించింది?

ఎ) 25% బి) 45% సి) 75% డి) 100%

**14.** సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని (ఏఎఫ్ఎస్‌పీఏ) రద్దు చేయాలంటూ మణిపూర్ ఉక్కుమహిళ ఇరోమ్‌చాను షర్మిళ చేస్తున్న నిరాహారదీక్ష 2015 నవంబరు 2వ తేదీకి ఎన్ని సంవత్సరాలు పూర్తి చేసుకుంది?

ఎ) 5 బి) 10 సి) 15 డి) 20

**15.** ప్రతిష్ఠాత్మక సినారే పురస్కారం 2015ను తుమ్మల దేవరావు రచించిన ఏ కవితా సంకలనం గెలుచుకుంది?

ఎ) మట్టిపాదాలు బి) మంచుపూలు సి) పెళ్లిపల్లకి డి) మానవత్వం

**16.** 2015 నవంబరులో తెలంగాణలోని ఏ జిల్లాలో నడింపల్లె గ్రామంలో ఇంటెల్ ఇండియా 'ఏక్ కదం ఉన్నతీకి ఓర్ (అభివృద్ధి వైపుకు ఒక్క అడుగు)' కార్యక్రమాన్ని ప్రారంభించింది?

ఎ) మహబూబ్‌నగర్ బి) రంగారెడ్డి సి) కరీంనగర్ డి) మెదక్

**17.** నైపుణ్యాభివృద్ధిలో అసోచామ్ ఉత్తమ రాష్ట్రం అవార్డు 2015ను అందుకున్న రాష్ట్రం ఏది?

ఎ) కర్ణాటక బి) తమిళనాడు సి) బిహార్ డి) తెలంగాణ

**18.** రామగుండం ఎరువుల కర్మాగారం స్థానంలో గ్యాస్ ఆధారిత అమ్మోనియా, యూరియా ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి 'రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్' పేరుతో కంపెనీని ప్రారంభించేందుకు ఏ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి?

ఎ) నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్

బి) ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

సి) ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, నేషనల్ ఫెర్టిలైజర్ లిమిటెడ్

డి) నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

**19.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన పెన్షన్ పథకం 'ఆసరా'ను సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్‌లో ఏ రోజున ప్రారంభించారు?

ఎ) 2014 సెప్టెంబరు 8 బి) 2014 అక్టోబరు 8 సి) 2014 నవంబరు 8 డి) 2014 డిసెంబరు 8

**20.** తెలంగాణ రాష్ట్ర జంతువు ఏది?

ఎ) అడవిదున్న బి) జింక సి) పులి డి) ఆవు

**21.** తెలంగాణ రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానాన్ని హైదరాబాద్‌లో ఏ రోజున ఆవిష్కరించారు?

ఎ) 2015 మే 12 బి) 2015 జూన్ 12 సి) 2015 జులై 12 డి) 2015 ఆగస్టు 12

**22.** 2015 నవంబరులో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎన్ని మండలాలను కరవు పీడిత మండలాలుగా ప్రకటించింది?

ఎ) 211 బి) 231 సి) 251 డి) 271

**23.** సామాజిక ఆర్థిక కులగణన – 2011 గణాంకాల ప్రకారం తెలంగాణలోని మొత్తం గ్రామీణ కుటుంబాలు ఎన్ని?

ఎ) 37,06,101 బి) 47,06,101 సి) 57,06,101 డి) 67,06,101

24. హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ తన తొలి స్పోర్ట్స్ అకాడమీని ఎక్కడ ప్రారంభించింది?

ఎ) హైదరాబాద్ బి) బెంగళూరు సి) చెన్నై డి) గ్రేటర్ నోయిడా

25. ఇటీవల ఇరాన్‌తో అణుచర్చల నేపథ్యంలో వార్తల్లో నిలిచిన ఆరు దేశాల్లో భద్రతా మండలిలోని 5 శాశ్వత సభ్య దేశాలతో పాటు ఉన్న మరో దేశం ఏది?

ఎ) జర్మనీ బి) జపాన్ సి) కెనడా డి) ఇండియా

26. తెలంగాణ ప్రభుత్వ కొత్త పారిశ్రామిక విధానం ప్రకారం భారీ పరిశ్రమలకు ఎన్ని రోజుల్లోగా అనుమతులు మంజూరు చేస్తారు?

ఎ) 10 బి) 15 సి) 20 డి) 25

27. 2015 సెప్టెంబరులో మూడో జీ–20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశాన్ని ఎక్కడ నిర్వహించారు?

ఎ) అంకారా బి) పారిస్ సి) న్యూయార్క్ డి) బెర్లిన్

28. కింది దేశాల్లో జీ–20 సభ్యదేశం కానిది?

ఎ) దక్షిణాఫ్రికా బి) అమెరికా సి) ఇండియా డి) పాకిస్థాన్

29. అంతర్జాతీయ ఛారిటీ దినోత్సవంగా సెప్టెంబరు 5ను ఎవరి వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తారు?

ఎ) మదర్‌థెరెసా బి) నెల్సన్‌మండేలా సి) అబ్రహాం లింకన్ డి) అబ్దుల్ కలాం

30. ఇటీవల ఏ దేశం ఆర్కిటిక్ ప్రాంతంలో శాశ్వత సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది?

ఎ) అమెరికా బి) రష్యా సి) జర్మనీ డి) బ్రిటన్

31. మూడో ఇండో-ఆఫ్రికా శిఖరాగ్ర సదస్సును 2015 అక్టోబరులో ఎక్కడ నిర్వహించారు?

ఎ) నైరోబి బి) కైరో సి) ఢిల్లీ డి) ప్రిటోరియా

32. 2015 సెప్టెంబరులో ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన ఇంటర్నెట్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల జాబితాలో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?

ఎ) 125 బి) 135 సి) 145 డి) 155

33. 2015 సెప్టెంబరులో ప్రధాని నరేంద్ర మోదీ ఐర్లాండ్‌లో పర్యటించారు. మోదీ కంటే ముందు ఐర్లాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని ఎవరు?

ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) ఇందిరాగాంధీ సి) రాజీవ్‌గాంధీ డి) పి.వి. నరసింహారావు

34. డబ్ల్యూహెచ్‌వో నివేదిక ప్రకారం ఇటీవల ఏ ఆసియా దేశం ధనుర్వాతం లేని దేశంగా అవతరించింది?

ఎ) భారత్ బి) శ్రీలంక సి) పాకిస్థాన్ డి) నేపాల్

35. 2015 జులైలో ఏ దేశం అయిదోతరం క్యారియర్ రాకెట్‌ను విజయవంతంగా పరీక్షించింది?

ఎ) చైనా బి) అమెరికా సి) జపాన్ డి) ఫ్రాన్స్

36. యూరప్‌లో వాటర్లూ యుద్ధం జరిగి 2015 నాటికి ఎన్ని సంవత్సరాలు పూర్తయ్యింది?

ఎ) 50 బి) 100 సి) 150 డి) 200

37. భూకంపంతో తీవ్రంగా నష్టపోయిన నేపాల్ పునర్నిర్మాణం కోసం ప్రపంచబ్యాంక్ ఇటీవల ఎంత ఆర్థిక సాయాన్ని ప్రకటించింది?

ఎ) 250 మిలియన్ డాలర్లు బి) 500 మిలియన్ డాలర్లు

సి) 750 మిలియన్ డాలర్లు డి) 1000 మిలియన్ డాలర్లు

38. 2015 నవంబరులో అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా ఎంపికైన భారతీయుడిని గుర్తించండి.

ఎ) వై.వి. రెడ్డి బి) రతన్‌టాటా సి) సుబీర్ గోకర్ణ్ డి) విజయ్‌మాల్యా

**39.** 2015 అక్టోబరులో అలెగ్జాండర్ లుకషెంకో ఏ దేశాధ్యక్షుడిగా వరుసగా అయిదోసారి ఎన్నికయ్యారు?

ఎ) బెల్జియం  బి) రష్యా  సి) స్వీడన్  డి) బెలారస్

**40.** 'ట్రిడెంట్ జంక్చర్' అనే పేరుతో ఏ అంతర్జాతీయ సంస్థ 2002 నుంచి అతిపెద్ద సైనిక విన్యాసాలు నిర్వహిస్తోంది?

ఎ) నాటో  బి) నామ్  సి) ఆసియాన్  డి) సార్క్

**41.** ఒక రోజులోని గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలను నమోదు చేయడానికి ఉపయోగపడే థర్మామీటర్ ఏది?

ఎ) ఆల్కహాల్ థర్మామీటర్  బి) పాదరస థర్మామీటర్

సి) సిక్స్ థర్మామీటర్  డి) నీటి థర్మామీటర్

**42.** 'సెలినాలజీ' అనేది దేనికి సంబంధించిన అధ్యయనం?

ఎ) తోకచుక్క  బి) చంద్రుడు  సి) కుజుడు  డి) అంగారకుడు

**43.** పదార్థపు నాలుగో స్థితి అయిన 'ప్లాస్మా' సహజంగా ఎక్కడ ఉంటుంది?

ఎ) భూమి మధ్య భాగంలో  బి) అగ్ని పర్వతాల్లో  సి) సముద్ర భాగంలో  డి) సూర్యుడిలో

**44.** హైడ్రాలిక్ యంత్రం కింది ఏ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది?

ఎ) న్యూటన్ మూడో సూత్రం  బి) ఆర్కిమెడిస్ సూత్రం

సి) రూథర్‌ఫర్డ్ సూత్రం  డి) పాస్కల్ సూత్రం

**45.** కిందివాటిలో 'క్విక్ సిల్వర్' అని దేన్నంటారు?

ఎ) గాలియం  బి) పాదరసం  సి) ప్లాటినం  డి) అల్యూమినియం

**46.** జీర్ణాశయంలో హైడ్రోక్లోరిక్ ఆమ్లం వల్ల వచ్చే మంటను తగ్గించడానికి దేన్ని వాడతారు?

ఎ) బేకింగ్ సోడా  బి) యాంటీ అల్సర్ మందు

సి) యాంటాసిడ్  డి) యాంటీబయోటిక్

**47.** కింది ఏ ప్రదేశాల్లో సునామీలు తరచుగా వస్తాయి?

ఎ) తూర్పు కోస్తా ప్రాంతం  బి) మలబారు రేవు  సి) గల్ఫ్ ఆఫ్ కంబాట్  డి) రాన్ ఆఫ్ కచ్

**48.** తెలంగాణలో 'ఆపత్సమయ నిర్వహణ కేంద్రం' ఎక్కడ ఉంది?

ఎ) నేషనల్ జియోగ్రాఫికల్ ఇన్‌స్టిట్యూట్ – హైదరాబాద్

బి) తెలంగాణ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ – హైదరాబాద్

సి) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – వరంగల్

డి) సెంట్రల్ డిజాస్టర్ సెంటర్ – కరీంనగర్

**49.** ప్రపంచ విపత్తు నిర్వహణ సమావేశం 2015లో ఎక్కడ జరిగింది?

ఎ) మలేసియా  బి) జపాన్  సి) ఇండోనేషియా  డి) థాయిలాండ్

**50.** భారతదేశ మొత్తం వైశాల్యంలో ఎంత శాతం భూకంప సంబంధ కదలికలకు గురవుతోంది?

ఎ) 42 %  బి) 67 %  సి) 72 %  డి) 56 %

**51.** చెర్నోబిల్ అణు దుర్ఘటన అనంతరం జరిగిన మరో పెద్ద అణు దుర్ఘటన ఏది?

ఎ) ఫుకుషిమా డాయిచే  బి) త్రీమైల్ ఐలాండ్

సి) నరోరా అణు దుర్ఘటన  డి) షాంఘై అణు దుర్ఘటన

52. భారతదేశం ఏ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి 'పీఎస్ఎల్వీ – ఎక్స్ఎల్' రకం రాకెట్‌ను మొదటిసారి వినియోగించింది?

ఎ) మార్స్ మిషన్ బి) కల్పన – 1 సి) చంద్రయాన్ – 1 డి) ఓషన్‌శాట్ – 2

53. నీటి అడుగు నుంచి లేదా సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించగల ఏ క్షిపణులను 'కె–15' అనే ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి చేస్తున్నారు?

ఎ) అగ్ని బి) పృథ్వి సి) శౌర్య డి) సాగరిక

54. నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఉన్న ఉపగ్రహ ప్రయోగ కేంద్రాన్ని ఏ పేరుతో పిలుస్తున్నారు?

ఎ) విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్ బి) సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్

సి) మాధవ్ నాయర్ స్పేస్ సెంటర్ డి) అబ్దుల్ కలాం స్పేస్ సెంటర్

55. పాదరసంతో కూడిన విషపూరితమైన చేపలను తినడం వల్ల జపాన్‌లో సంభవించిన వ్యాధి ఏది?

ఎ) మెర్క్యూరియాసిస్ బి) సిలికోసిస్ సి) మినమాటా డి) ఇతాయ్ – ఇతాయ్

56. తాజ్‌మహల్ రంగు మారడానికి పరోక్షంగా కారణమైన వాయువు ఏది?

ఎ) కార్బన్ డై ఆక్సైడ్ బి) కార్బన్ మోనాక్సైడ్ సి) మీథేన్ డి) సల్ఫర్ డై ఆక్సైడ్

57. ఐక్యరాజ్యసమితి 2010ని ఏ సంవత్సరంగా ప్రకటించింది?

ఎ) అంతర్జాతీయ జీవ వైవిధ్య సంవత్సరం బి) అంతర్జాతీయ శాంతి సంవత్సరం

సి) అంతర్జాతీయ క్షయ నివారణ సంవత్సరం డి) అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ సంవత్సరం

58. మానవుడిలో కరోనా వైరస్ ఏ వ్యాధిని కలిగిస్తుంది?

ఎ) రేబిస్ బి) పోలియో సి) సార్స్ డి) ఎయిడ్స్

59. గాలి తాకగానే మూత్రం నలుపు రంగులోకి మారిపోవడం కింది ఏ వ్యాధిలో కనిపిస్తుంది?

ఎ) యూరోమియా బి) కీటోన్యూరియా సి) గౌట్ డి) ఆల్‌కాప్టోన్యూరియా

60. దంతాలకు సంబంధించిన అధ్యయనాన్ని ఏమంటారు?

ఎ) డెంటాలజీ బి) ఓడొంటాలజీ సి) డెంటినాలజీ డి) డక్టాలజీ

61. సరీసృపాల్లో కింది ఏ జీవి అధిక జీవన ప్రమాణాన్ని కలిగి ఉంటుంది?

ఎ) పాము బి) మొసలి సి) తాబేలు డి) బల్లి

62. ఏ క్షీరదం చర్మం కింద 'బ్లబ్బర్' అనే దళసరి కొవ్వు పొర ఉండి ఉష్ణాన్ని సమతాస్థితిలో ఉంచడానికి తోడ్పడుతుంది?

ఎ) ధ్రువపు ఎలుగుబంటి బి) తిమింగలం సి) సీల్ డి) ఒంటె

63. స్త్రీలలో ఒక ఎక్స్ క్రోమోజోము లోపం వల్ల కలిగే వ్యాధి-

ఎ) టర్నర్ సిండ్రోమ్ బి) క్లినిఫెల్టర్ సిండ్రోమ్ సి) ఎడ్వర్డ్ సిండ్రోమ్ డి) పాటా సిండ్రోమ్

64. మానవ శరీరంలో తయారయ్యే బీటా-ఎండార్ఫిన్ అనే రసాయనాలు ఎలా ఉపయోగపడతాయి?

ఎ) గాయాలు త్వరగా మానడానికి బి) రక్తం ఎక్కువగా ఉత్పత్తి కావడానికి

సి) నొప్పిని తగ్గించడానికి డి) రక్త పీడనాన్ని నియంత్రించడానికి

65. భారతదేశ దక్షిణ చివర ఏ అక్షాంశం నుంచి ప్రారంభమవుతుంది?

ఎ) 8°4' దక్షిణ అక్షాంశం బి) 8°4' ఉత్తర అక్షాంశం సి) 6°4' దక్షిణ అక్షాంశం డి) 6°4' ఉత్తర అక్షాంశం

66. భారతదేశానికి ఏ దేశంతో ఎక్కువ సరిహద్దు ఉంది?

ఎ) చైనా బి) బంగ్లాదేశ్ సి) పాకిస్థాన్ డి) నేపాల్

**67.** జమ్మూ – శ్రీనగర్‌ను కలిపే కనుమ ఏది?

ఎ) బనిహాల్ బి) ఖైబర్ సి) నాథులా డి) షిప్కిలా

**68.** కిందివాటిలో ఆరావళి పర్వతాల్లో పుట్టిన నది ఏది?

ఎ) చంబల్ బి) కాళీసింధ్ సి) కెన్ డి) బనాస్

**69.** భారతదేశ శీతోష్ణస్థితి మౌలికంగా-

ఎ) అయనరేఖా మండల శీతోష్ణస్థితి బి) ఉష్ణమండల రుతుపవన శీతోష్ణస్థితి

సి) ఉప అయనరేఖా శీతోష్ణస్థితి డి) సమశీతల శీతోష్ణస్థితి

**70.** అశాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల వల్ల జరిగే నష్టం ఏమిటి?

ఎ) వ్యవసాయ పంటల ఉత్పత్తి తగ్గుతుంది బి) మృత్తికా క్రమక్షయం పెరుగుతుంది

సి) భూగర్భ జలాలు ఎండిపోతాయి డి) ఏదీకాదు

**71.** భారత జాతీయ అటవీ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 1962 బి) 1952 సి) 1990 డి) 2002

**72.** కిందివాటిలో హిమాలయాల్లో పెరగని చెట్టు ఏది?

ఎ) దేవదారు బి) ఆల్టర్ సి) రోజ్‌వుడ్ డి) విల్లో

**73.** తపోవన్ – విష్ణుఘర్ విద్యుత్ ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) ఉత్తరాఖండ్ బి) బిహార్ సి) హిమాచల్‌ప్రదేశ్ డి) మహారాష్ట్ర

**74.** అత్యంత పొడవైన రైల్వే మార్గం ఏ జోన్‌లో ఉంది?

ఎ) దక్షిణమధ్య బి) దక్షిణ సి) ఉత్తర డి) పశ్చిమ

**75.** తెలంగాణ రాష్ట్రంలో ఎత్తయిన జలపాతం ఏ నదిపై ఉంది?

ఎ) గోదావరి బి) కడెం సి) మంజీరా డి) హరిద్ర

**76.** తెలంగాణ రాష్ట్రానికి అధిక నీటిపారుదల సౌకర్యం ఏ వనరుల ద్వారా లభిస్తోంది?

ఎ) బావులు బి) కాలువలు సి) చెరువులు డి) కాలువలు, చెరువులు

**77.** తెలంగాణ రాష్ట్రంలో పి.వి.నరసింహారావు ఎత్తిపోతల పథకాన్ని ఏ జిల్లాలో ఏర్పాటు చేశారు?

ఎ) ఆదిలాబాద్ బి) వరంగల్ సి) నల్గొండ డి) మెదక్

**78.** తెలంగాణలో ఎక్కువగా ఏ రకం నేలలు విస్తరించి ఉన్నాయి?

ఎ) ఒండ్రు బి) నల్లరేగడి సి) లేటరైట్ డి) కొండ

**79.** తెలంగాణలో కింది ఏ చెట్లు ఎక్కువగా ఉన్నాయి? (2015 సర్వే ప్రకారం)

ఎ) ఉసిరి బి) వేప సి) టేకు డి) కానుగ

**80.** సింగూరు జల విద్యుత్ కేంద్రాన్ని ఏ నదిపై నిర్మించనున్నారు?

ఎ) కడెం బి) మంజీరా సి) గోదావరి డి) కృష్ణా

**81.** జటప్రోలు – అగస్త్యేశ్వరస్వామి ఆలయం ఏ జిల్లాలో ఉంది?

ఎ) నల్గొండ బి) మెదక్ సి) మహబూబ్‌నగర్ డి) ఆదిలాబాద్

**82.** 'రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ'గా ఏ జిల్లాను పిలుస్తారు?

ఎ) నల్గొండ బి) మహబూబ్‌నగర్ సి) కరీంనగర్ డి) ఖమ్మం

**83.** తెలంగాణలో బతుకమ్మ పండగను ఎన్ని రోజులు జరుపుకుంటారు?

ఎ) 9 బి) 7 సి) 3 డి) 10

**84.** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఏ జిల్లాలో జన్మించారు?

ఎ) కరీంనగర్ బి) ఆదిలాబాద్ సి) నల్గొండ డి) వరంగల్

**85.** గాంధీని 'జాతిపిత'గా మొదట సంబోధించిన నాయకుడు?

ఎ) తిలక్ బి) సరోజినీ నాయుడు సి) జవహర్‌లాల్ నెహ్రూ డి) సుభాష్ చంద్రబోస్

**86.** భారతదేశంలో పొగాకు పంటను ప్రవేశపెట్టిన విదేశీయులెవరు?

ఎ) పోర్చుగీసు బి) డచ్చి సి) డేన్లు డి) ఆంగ్లేయులు

**87.** మీర్ ఖాసిం తన రాజధానిని ముర్షిదాబాద్ నుంచి ఎక్కడకు మార్చాడు?

ఎ) మోంఘీర్ బి) కలకత్తా సి) మేదినిపూర్ డి) రంగపూర్

**88.** 1857 తిరుగుబాటు సమయంలో దిల్లీలో తిరుగుబాటుదారులకు నాయకత్వం వహించిన వారెవరు?

ఎ) కున్వర్‌సింగ్ బి) భక్త్‌ఖాన్ సి) మౌల్వి మహమ్మదుల్లా డి) తాంతియాతోపే

**89.** పంజాబులో కుకా తిరుగుబాటుకు నాయకత్వం వహించింది ఎవరు?

ఎ) వేలు తంబి బి) రాజా ప్రతాప్ సింగ్ సి) భగత్ జవహర్‌మల్ డి) ఫర్హాత్ హుస్సేన్

**90.** రాజా రామ్మోహన్‌రాయ్ మిరాత్–ఉల్–అక్బార్ పత్రికను ఏ భాషలో ప్రచురించారు?

ఎ) ఉర్దూ బి) అరబిక్ సి) పర్షియన్ డి) బెంగాలీ

**91.** కిందివారిలో 'సరిహద్దు గాంధీ'గా పేరుగాంచిన వ్యక్తి ఎవరు?

ఎ) డి.కె.కార్వే బి) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్

సి) తిలక్ డి) గోపాల కృష్ణగోఖలే

**92.** అమృత్ బజార్ పత్రిక స్థాపకుడు ఎవరు?

ఎ) అగార్కర్ బి) అజిత్‌సింగ్ సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) శిశిర్‌కుమార్ ఘోష్

**93.** వందేమాతర గేయాన్ని ఏ గ్రంథం నుంచి గ్రహించారు?

ఎ) గీతాంజలి బి) ఆనందమఠ్ సి) మహాభారతం డి) ఏదీకాదు

**94.** మౌంట్‌బాటన్ ప్రణాళికలో భాగంగా వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో జరిగిన రెఫరెండంను బహిష్కరించింది ఎవరు?

ఎ) ముస్లింలీగ్ బి) హిందూమహాసభ

సి) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ అనుచరులు డి) గాంధీజీ

**95.** అలీపూర్ కుట్రకేసులో నిందితుడైన అరబిందో ఘోష్ తరఫున వాదించిన న్యాయవాది ఎవరు?

ఎ) రాజేంద్రప్రసాద్ బి) మోతీలాల్‌నెహ్రూ సి) చిత్తరంజన్ దాస్ డి) వి.డి.సావర్కర్

**96.** కాకతీయుల రాజధానియైన ఓరుగల్లు నగర జీవితాన్ని, వివిధ వృత్తుల గురించి తెలిపే గ్రంథం ఏది?

ఎ) క్రీడాభిరామం బి) బసవపురాణం

సి) ప్రతాపచరిత్ర డి) క్రీడాభిరామం, ప్రతాపచరిత్ర

**97.** శాతవాహన కాలంలో సామాన్య ప్రజలు అనుసరించిన మతం?

ఎ) హిందూమతం బి) బౌద్ధం సి) జైనం డి) ఏదీకాదు

**98.** కాకతీయుల కాలం నాటి వర్తక వాణిజ్యాల్లో ప్రధానపాత్ర పోషించిన ఓడరేవు ఏది?

ఎ) మచిలీపట్నం బి) మోటుపల్లి సి) కృష్ణపట్నం డి) నాగపట్నం

**99.** తెలంగాణలో ప్రాచీన కాలం నుంచే విశేషంగా ప్రాచుర్యం పొందిన హస్తకళ ఏది?

ఎ) చేనేత బి) లోహకళ సి) వజ్రాల పరిశ్రమ డి) కొయ్యబొమ్మలు

**100.** బౌద్ధుల స్థూపం ఉన్న నల్గొండ జిల్లాలోని ప్రసిద్ధ ప్రాంతం ఏది?

ఎ) ఫణిగిరి బి) కొలనుపాక సి) పానగల్లు డి) ఏదీకాదు

**101.** గోల్కొండ చిత్రకళా సంప్రదాయంపై ఎవరి ప్రభావం కనిపిస్తుంది?

ఎ) మొగలులు బి) పర్షియన్లు సి) ఈజిప్షియన్లు డి) ఎవరూకాదు

**102.** పేరిణీ నృత్య రూపకానికి పునరుజ్జీవనం కల్పించిన ప్రముఖ నాట్యాచార్యులు?

ఎ) వెంపటి చినసత్యం బి) నూకల సత్యనారాయణ

సి) నటరాజ రామకృష్ణ డి) ఎవరూ కాదు

**103.** తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి ఎవరు?

ఎ) పసునూరి రవీందర్ బి) పసునూరి దయాకర్ సి) శ్రీకాంతాచారి డి) మధుసూదనాచారి

**104.** తెలంగాణలో మధ్య రాతియుగపు చిత్రాలున్న మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాంతం?

ఎ) మన్నెంకొండ బి) జడ్చర్ల సి) వనపర్తి డి) గద్వాల

**105.** తెలంగాణలో జానపద గేయ వాఙ్మయ బ్రహ్మగా ప్రసిద్ధిగాంచినవారు ఎవరు?

ఎ) ఆదిరాజు వీరభద్రరాజు బి) ఒద్దిరాజు సోదరులు సి) బి.రామరాజు డి) గద్దర్

**106.** కులతత్వం వల్ల ఒక దేశంలో జరిగే దుష్ఫలితాలు ఏమిటి?

1) జాతీయతకు భంగం ఏర్పడటం 2) నిరక్షరాస్యత

3) సామాజిక అనర్థాలు ఏర్పడటం

ఎ) 2 మాత్రమే సరైంది బి) 2, 3 సరైనవి

సి) 1, 2, 3 సరైనవి డి) 1, 3 సరైనవి

**107.** జతపరచండి.

| | | |
|---|---|---|
| 1) భారత రాజ్యాంగం | ( ) | ఎ) దళితులు, బహుజనులు |
| 2) అంబేద్కర్ | ( ) | బి) హరిజనులు |
| 3) మహాత్మా గాంధీ | ( ) | సి) షెడ్యూల్డ్ కులాలు |
| 4) మండల్ కమిషన్ | ( ) | డి) కుల బహిష్కృతులు |

ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

సి) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ డి) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**108.** కింది వ్యాఖ్యలు పరిశీలించండి. భారతీయ ఇంపీరియల్ గెజిటెడ్ ప్రకారం తెగ అంటే?

1) ఉమ్మడి పేరున్న కుటుంబాల సముదాయం

2) ప్రాచీన ఉత్పత్తి సాధనాలను ఉపయోగించే సముదాయం

3) ఉమ్మడి మాండలికాన్ని మాట్లాడే సముదాయం

4) ఉమ్మడి ప్రవేశాన్ని ఆక్రమించే సముదాయం

ఎ) 1, 2, 3, 4 బి) 2, 3, 4 సి) 1, 2, 4 డి) 1, 3, 4

**109.** జతపరచండి.

1) బిల్లులు ( ) ఎ) పితృ స్వామికం

2) తోడాలు ( ) బి) మాతృ స్వామికం

3) ఖాసీలు ( ) సి) బహు భర్తృత్వం

4) బరామన్‌లు ( ) డి) బహు వివాహం

ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

సి) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి డి) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**110.** కిందివాటిలో కులాల మధ్య నిర్మాణాత్మక దూరాన్ని నిర్వచించడానికి తోడ్పడేది?

ఎ) ఆర్థిక హోదా బి) రాజకీయ అధికారం

సి) స్వచ్ఛత మాలిన్యం డి) భూ యాజమాన్యం

**111.** అంతర్జాతీయ దినరేఖ అని కింది ఏ రేఖాంశాన్ని పిలుస్తారు?

ఎ) 180° తూర్పు రేఖాంశం బి) 180° పశ్చిమ రేఖాంశం

సి) 180° రేఖాంశం డి) 0° రేఖాంశం

**112.** అంతర గ్రహాల్లో పెద్దగ్రహం ఏది?

ఎ) అంగారకుడు బి) బృహస్పతి సి) శుక్రుడు డి) భూమి

**113.** టిబెట్ పీఠభూమి కింది ఏ పర్వతాల మధ్య ఉంది?

ఎ) కారాకోరం, హున్‌లున్ బి) కున్‌లున్, కుమయూన్

సి) హిమాలయాలు, కున్‌లున్ డి) అలున్‌తగ్, కున్‌లున్

**114.** కింది వేటిని సంచిత పర్వతాలంటారు?

ఎ) ముడత పర్వతాలు బి) అవశిష్ట పర్వతాలు సి) అగ్ని పర్వతాలు డి) ఖండ పర్వతాలు

**115.** ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రతా వ్యత్యాసం ఉన్న ప్రాంతం ఏది?

ఎ) వెర్కొయానస్క్ బి) జవోస్టక్ సి) ఆల్ఆజీజియా డి) మృతలోయ

**116.** ఏ నదిని పసుపునది అంటారు?

ఎ) బ్రహ్మపుత్ర బి) సికియాంగ్ సి) హోయాంగ్ హో డి) ఇరావడి

**117.** భూమధ్యరేఖ, కర్కటరేఖ, మకరరేఖ కింది ఏ ఖండం నుంచి వెళుతున్నాయి?

ఎ) ఆఫ్రికా బి) ఉత్తర అమెరికా సి) దక్షిణ అమెరికా డి) ఆసియా

**118.** అతిపెద్ద సముద్ర అలలు కింది ఏ ప్రాంతంలో ఏర్పడుతుంటాయి?

ఎ) ఫండీ అఖాతం వద్ద బి) హవాయి దీవుల వద్ద

సి) బంగాళాఖాతం డి) జపాన్ తీరం

**119.** హాలీవుడ్ సినీ పరిశ్రమ ఎక్కడ ఉంది?

ఎ) లాస్ఏంజిల్స్ బి) వాషింగ్‌టన్ సి) శాన్‌ఫ్రాన్సిస్‌కో డి) మెక్సికో

**120.** సూర్యుడి నుంచి భూమికి నిరంతరం చేరే శక్తిని ఏమంటారు?

ఎ) సూర్యపుటం　బి) సౌరవికిరణం　సి) అల్బిడో　డి) సూర్యాంకం

**121.** 'O' అనే బిందువు నుంచి ఒక వ్యక్తి బయలుదేరి పడమర దిశగా 8 కి.మీ. నడిచిన తర్వాత కుడివైపునకు తిరిగి 8 కి.మీ. నడిచాడు. చివరగా ఆగ్నేయ దిశగా 25 కి.మీ. నడిస్తే, ప్రారంభ స్థానం నుంచి ఆ వ్యక్తి ఎంత దూరంలో ఉంటాడు?

ఎ) 10 కి.మీ.　బి) 20 కి.మీ.　సి) 15 కి.మీ.　డి) 13.69 కి.మీ.

**122.** A, B, C, D, E, F అనే ఆరుగురు వ్యక్తులు వృత్తాకారంగా కేంద్రాభిముఖంగా కూర్చున్నారు. F అనే వ్యక్తి Bకి ఎడమవైపుగా మూడో వ్యక్తి; A అనే వ్యక్తి Cకి ఎడమవైపుగా నాలుగో వ్యక్తి. C , Fల మధ్య D; A, Fల మధ్య E ఉన్నారు. అయితే Eకి ఎదురుగా కూర్చున్న వ్యక్తి ఎవరు?

ఎ) A　బి) B　సి) C　డి) E

**123.** కింది పదాలను ఆంగ్ల అక్షర క్రమంలో అమరిస్తే చివరగా వచ్చే పదం ఏది?


ఎ) SACRING　బి) SACRED

సి) SACRILEGE　డి) SACRIFICE

**124.** P = 16 ; TAP = 37 అయితే CUP = ?

ఎ) 40　బి) 38　సి) 36　డి) 39


**125.** దిగువ చిత్రంలో లోపించిన సంఖ్య?




ఎ) 10　బి) 15

సి) 13　డి) 12

**126.** దిగువ చిత్రంలోని త్రిభుజాల సంఖ్య ఎంత?



ఎ) 16　బి) 22

సి) 28　డి) 32

**127.** 2, 7, 24, 77, ?

ఎ) 238　బి) 1335　సి) 249　డి) 1016

**128.** **ప్రకటనలు:** కొన్ని కోళ్లు ఆవులు

అన్ని ఆవులు గుర్రాలు

**తీర్మానాలు:** I. కొన్ని గుర్రాలు కోళ్లు

II. కొన్ని కోళ్లు గుర్రాలు

ఎ) I మాత్రమే సరైంది　బి) II మాత్రమే సరైంది

సి) I, II సరైనవి　డి) I, II సరైనవి కావు

**129.** **ప్రకటన:** భారతదేశం తరచుగా ఇరుగుపొరుగు దేశాల నుంచి ఆక్రమణ భయాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది.

**పర్యవసానాలు:** I. భారత్ తొందరగా మిలటరీని రంగంలోకి దించి ఆక్రమణను ఎదుర్కోవాలి.

II. సామరస్య పూర్వక ఒప్పందాలు కుదుర్చుకోవాలి.

ఎ) I మాత్రమే సరైంది　బి) II మాత్రమే సరైంది　సి) I, II సరైనవి　డి) I, II సరైనవికావు

**130.** ప్రకటన: చాలా మంది ఉదయం లేవగానే దినపత్రికలు చూస్తారు.

**ఊహనలు:** I. ప్రజలకి సాయంకాల సమయంలో పేపర్ చదివేందుకు సమయం ఉండదు.

II. ప్రపంచంలో ఏం జరుగుతున్నాయో తెలుసుకోవాలన్న ఉత్సాహంతో పేపరు చూస్తారు.

ఎ) I మాత్రమే సరైంది  బి) II మాత్రమే సరైంది

సి) I, II సరైనవి  డి) I, II సరైనవికావు

**131.** ఆంగ్ల అక్షరమాలలో పెద్ద అక్షరాలైన A, B....... Zలను నీటిలో చూస్తే యథాతథంగా కనిపించే అక్షరాలెన్ని?

ఎ) 7  బి) 8  సి) 9  డి) 10

**(132 – 134):** కింది పట్టికలో ఒక యూనివర్సిటీలో ఆయా విభాగాల్లో విద్యార్థుల సంఖ్య ఇచ్చారు. పట్టిక ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

| సంవత్సరం | సైన్స్ | ఆర్ట్స్ | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1960 | 1600 | 800 | 400 | 100 | 2900 |
| 1961 | 2000 | 1200 | 800 | 300 | 4300 |
| 1962 | 2000 | 2000 | 900 | 300 | 4700 |
| 1963 | 1500 | 1100 | 1000 | 200 | 3800 |
| 1964 | 1400 | 1500 | 1100 | 100 | 4100 |

**132.** ఏ విభాగంలో విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తుంది?

ఎ) సైన్స్  బి) ఆర్ట్స్  సి) ఇంజినీరింగ్  డి) అగ్రికల్చర్

**133.** 5 సంవత్సరాలకు కలిపి ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విద్యార్థుల మధ్య నిష్పత్తి ఎంత?

ఎ) 5 : 21  బి) 21 : 5  సి) 6 : 21  డి) 21 : 6

**134.** ఏ సంవత్సరంలో ఇంజినీరింగ్ విద్యార్థుల సంఖ్య ఎక్కువ శాతం పెరిగింది?

ఎ) 1960  బి) 1961  సి) 1962  డి) 1964

**135.** కిందివాటిలో భిన్నమైంది ఏది?

ఎ) శుక్రుడు  బి) అంగారకుడు  సి) శని  డి) చంద్రుడు

**136.** Someone call ............. policeman!

ఎ) A  బి) the  సి) no article  డి) An

**137.** Kobe Bryant is ............. basketball player.

ఎ) The  బి) a  సి) no article  డి) none

**138.** I haven't seen him in ............. five years.

ఎ) No article  బి) the  సి) a  డి) an

**139.** If your sister goes to Paris, she ............. a good time.

ఎ) Has  బి) will have  సి) had  డి) shall have

**140.** Suganya writes ............. her left hand.

ఎ) on  బి) with  సి) in  డి) by

**141.** He comes ............. a car.

ఎ) at　　బి) by　　సి) with　　డి) on

**142.** I am honest.

ఎ) didn't I?　　బి) am I?　　సి) am not I?　　డి) aren't I?

**143.** Someone call ............. police!

ఎ) no article　　బి) the　　సి) a　　డి) none

**144.** All that **glitters** are not gold. (choose the alternative which replace the bold part)

ఎ) shining　　బి) bright　　సి) gleams　　డి) gleaming

**145.** Perhaps there are **several** other bodies. (choose the alternative which replace the bold part)

ఎ) a few　　బి) a lot of　　సి) some　　డి) many

**146.** Radhika sang well. (choose the appropriate Question Tag)

ఎ) can she?　　బి) does she?　　సి) didn't she?　　డి) is she?

**147.** Select the odd one out

ఎ) Judge　　బి) Chamber　　సి) Tennis　　డి) Lawyer

**148.** Select the odd one out

ఎ) Canteen　　బి) Dancer　　సి) Stage　　డి) Makeup

**149.** If you ............. greasy food, you will become fat.

ఎ) eat　　బి) will eat　　సి) would eat　　డి) should eat

**150.** Amicable = ............. (Meaning)

ఎ) Enemy　　బి) Friendly　　సి) Attractive　　డి) Notorious

## KEY

1-సి; 2-డి; 3-ఎ; 4-బి; 5-బి; 6-సి; 7-ఎ; 8-ఎ; 9-డి; 10-డి; 11-సి; 12-బి; 13-డి; 14-సి; 15-ఎ; 16-ఎ; 17-డి; 18-డి; 19-సి; 20-బి; 21-బి; 22-బి; 23-సి; 24-డి; 25-ఎ; 26-బి; 27-ఎ; 28-డి; 29-ఎ; 30-బి; 31-సి; 32-డి; 33-ఎ; 34-ఎ; 35-ఎ; 36-డి; 37-బి; 38-సి; 39-డి; 40-ఎ; 41-సి; 42-బి; 43-డి; 44-డి; 45-బి; 46-సి; 47-ఎ; 48-బి; 49-బి; 50-డి; 51-ఎ; 52-సి; 53-డి; 54-బి; 55-సి; 56-డి; 57-ఎ; 58-సి; 59-డి; 60-బి; 61-సి; 62-బి; 63-ఎ; 64-సి; 65-బి; 66-బి; 67-ఎ; 68-డి; 69-బి; 70-బి; 71-బి; 72-సి; 73-ఎ; 74-సి; 75-బి; 76-ఎ; 77-బి; 78-బి; 79-బి; 80-బి; 81-సి; 82-సి; 83-ఎ; 84-బి; 85-డి; 86-ఎ; 87-ఎ; 88-బి; 89-సి; 90-సి; 91-బి; 92-డి; 93-బి; 94-సి; 95-సి; 96-డి; 97-బి; 98-బి; 99-ఎ; 100-ఎ; 101-ఎ; 102-సి; 103-బి; 104-ఎ; 105-సి; 106-డి; 107-సి; 108-డి; 109-బి; 110-సి; 111-సి; 112-డి; 113-సి; 114-సి; 115-ఎ; 116-సి; 117-ఎ; 118-ఎ; 119-ఎ; 120-ఎ; 121-డి; 122-సి; 123-ఎ; 124-ఎ; 125-సి; 126-సి; 127-ఎ; 128-సి; 129-బి; 130-బి; 131-బి; 132-సి; 133-బి; 134-బి; 135-డి; 136-ఎ; 137-బి; 138-ఎ; 139-బి; 140-బి; 141-బి; 142-డి; 143-బి; 144-డి; 145-డి; 146-సి; 147-సి; 148-ఎ; 149-ఎ; 150-బి.